



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి: 04 సంచిక: 174 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 01 గురువారం ఆగస్టు 2024 పేజీలు: 11 వెల: రూ. 6/-


# మంత్రి వర్గ విస్తరణపై ఆశలు



కనీసం శ్రావణంలో అయినా... మంత్రి వర్గ విస్తరణ ఉంటుందా

కేబినెట్‌లో ఆరు బెర్తులు ఖాళీ    ఆశావాహుల్లో మొదలైన కదలిక

ఆయా సామాజిక వర్గాల ప్రజాప్రతినిధుల్లో ఆశ

శ్రావణ పల్లకిల్లో విహరిస్తున్న నేతలు

> శ్రావణంలో మంత్రి వర్గం విస్తరణ చేద్దాం, అప్పుడే చూద్దాం అని అధిష్టానం చెప్పడంతో ఈ ఆశలకు టెంపరరీగా కామా పడింది.అయితే ఇప్పుడు శ్రావణ మాసం ముంచుకొస్తున్న శుభ ముహూర్తాన ఆశావహుల్లో మళ్లీ కదలిక మొదలైంది. మంత్రివర్గ బెర్తులపై కర్చీఫులు వేయడం మొదలైంది. మొన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు? సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు

**హైదరాబాద్, జూలై 31,** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఆషాఢం ముగిసి శ్రావణ మాసం వస్తుండడంతో..ఉందీలే మంత్రీ కాలం ముందు ముందునా అని పాడుకుంటున్నారు. రేవంత్ కేబినెట్‌లో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. నెల రోజుల క్రితమే సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లడం, కాంగ్రెస్ సీనియర్లు కూడా హస్తినకు వెళ్లడంతో.. మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అప్పట్లో బాగా ప్రచారం జరిగింది. అయితే కూడికలు తీసివేతలు ఓ కొలిక్కి రాలేదో ఏమో గానీ.. ఆషాఢం ఆశలకు ఫుల్ స్టాప్ పడింది. శ్రావణంలో మంత్రి వర్గం విస్తరణ చేద్దాం, అప్పుడే చూద్దాం అని అధిష్టానం చెప్పడంతో ఈ ఆశలకు టెంపరరీగా కామా పడింది.అయితే ఇప్పుడు శ్రావణ మాసం ముంచుకొస్తున్న శుభ ముహూర్తాన ఆశావహుల్లో మళ్లీ కదలిక మొదలైంది. మంత్రివర్గ బెర్తులపై కర్చీఫులు వేయడం మొదలైంది. మొన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే

మిగతా 2లో

## గవర్నర్‌గా జిష్ణుదేవ్‌వర్మ బాధ్యతలు

ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే

రాష్ట్ర నాలుగో గవర్నర్‌గా నియామకం



గవర్నర్‌గా జిష్ణుదేవ్‌వర్మ బాధ్యతలు తెలంగాణ గవర్నర్‌గా త్రిపురకు చెందిన జిష్ణుదేవ్‌వర్మ బుధవారం ప్రమాణం చేశారు. రాజ్‌భవన్ వేదికగా రాష్ట్రానికి నాలుగవ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. జిష్ణుదేవ్‌వర్మతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ప్రమాణం చేయించారు.

2

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

చాలా మంది రైతులకు

రుణ మాఫీ జరగలేదు:

భవిష్యత్‌లో రైతులకు

బ్యాంకులు రుణాలు

ఇవ్వలేని పరిస్థితి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2

## మహిళలను సభలో అవమానించారు

అకారణంగా, అసభ్యంగా, హీనంగా

మహిళలను సభలో అవమానించారు

మహిళా నేతలను ఏ ముఖం పెట్టుకొని

వచ్చారంటారా?

తక్షణమే క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

నేడు దిష్టిబొమ్మ దహనాలకు పిలుపు

2




## 'బండ్ల ' బాటలో మరో ముగ్గురు !

రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ప్రచారం    ఘర్ వాపసీ తెరలేపిన బీఆర్ఎస్

సొంత గూటికి చేరేందుకు సిద్ధమైన ముగ్గురు ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, జూలై 31,** గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎపిసోడ్ తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఇటీవల గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణమోహన్ రెడ్డి కొన్ని రోజుల్లోనే మనసు మార్చుకున్నారు. ఇవాళ కాంగ్రెస్‌కు కటిఫ్ చెప్పి తిరిగి సొంత గూటికీ చేరుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బండ్ల తిరిగి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బండ్ల ఎపిసోడ్‌తో స్టేట్ పాలిటిక్స్‌లో కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. అధికార కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌కు కౌంటర్‌గా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఘర్ వాపసీకి తెరలేపినట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గులాబీ గూటికీ తిరిగి వచ్చారని బీఆర్ఎస్



వర్గాల్లో చర్చ మొదలైంది.రాష్ట్రంలో గులాబీ పార్టీ పవర్ కోల్పోవడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో పూర్ ఫెర్మామెన్స్ ప్రదర్శించడంతో

మిగతా 2లో

## నేను అసభ్యంగా మాట్లాడలేదు

సీఎం రేవంత్ రెడ్డి

నేను అసభ్యంగా మాట్లాడలేదు మోసానికి పర్యాయపదం సబిత అని భట్టి అన్నారు అసెంబ్లీ ప్రజా స్వామికంగా జరుగుతున్నది చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బుధవా రం తాను అసెంబ్లీలో ఒక్కమాట కూడా అసభ్యంగా మాట్లాడలేదని సీఎం రేవంత్ అన్నారు.



2

## మెరిట్ ఆధారంగానే సీనియార్టీ లిస్టు

హైకోర్టు తీర్పు.. విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ హర్షం

మెరిట్ ఆధారంగానే సీనియార్టీ లిస్టు విద్యుత్ సంస్థల్లో ఉద్యోగుల సీనియార్టీని మెరిట్ ఆధారంగా నిర్ధారించాలని, దానిపై తుది నిర్ణయం తీసుకుని తగిన ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టు స్పష్టం చేయడంపై తెలంగాణ బీసీ, ఓసీ విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. జేఏసీ చైర్మన్ కోడెపాక కుమారస్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్నగౌడ్, కో-చైర్మన్ ఆర్ సుధాకర్‌రెడ్డి బుధవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

2



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# వరద ముంపుకు శ్శశ్వేత పరిష్కరం లేదా

-న్యూడెమొక్రాసి నాయకులు పున్నంచందు

**అక్షరవిజేత:-భూర్గంపహాడ్,** గోదావరి ముంపు ప్రాంతం మునిగి పోకుండా వరదలు వచ్చినపుడు వరద ఉధ్రుతి మండలం లోని లోతెట్టు ప్రాంతాలు మునిగిపో కుంద శ శ్వేత పారిష్కరంలేదా అని సీపీయం(యమ్ యల్ ) న్యూడెమోక్రసీ నాయకులు పున్నం చందు ప్రశ్నంచారు,స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన గోదావరి వరద ముంపు మాత్రం వారి. కట్టడి చెయ్యలేక పోయారనే విమర్శలూ ఉన్నాయి.రాజకీయ పార్టీలు వారి వారి స్వాలబ్ధం కోసం గోదావరి ప్రాంతాన్ని ఎ జెండాను ఎర్పటు చేసుకొని ఎన్నికల అనంతరం పక్కనపెట్టడం సర్వసాధ రణమైందని ఆయన అన్నారు.గోదావరి వరద ప్రాం తంలో ఇటు భూర్గంపహడు అటు భద్రాచలం ఏజన్సీ ప్రాం తాల్లో ప్రాణ , ధన , ఆస్థి , నష్టాలను ప్రతి ఏట చావి చూడాల్సి వస్తుంది అని అన్నారు.2022 సంవత్సరంలో వచ్చిన రెండవ పెద్ద గోదావరిలో ఆనాడు ముక్యామంత్రి కేసీయార్ జరిగిన నష్టాన్ని చూసి లోతట్టు ప్రాంతాల వాసులకు మెట్ట ప్రాం తంలో కాలానిలలో నిర్మించి ఇస్తానని,1000 కోట్లతో గోదావరి రెండు వైపులా కర్కత్త నిర్మాణాన్ని చేపడతామని హామీ ఇవ్వటంతో అనంతరం కొన్ని నేలలలో నిర్మాణం జరుగుతుందని జోరుగ చర్చలు నడిచాయి అనంతరం అ హామీ కాస్తా అటుకెక్కిమ్మాని అయన అన్నారు,

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

నేటి మొక్కలే రేపటి వృక్షాలు.
సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యం.
భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి.
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**అక్షర విజేత సిద్దిపేట** వన మహోత్సవ లో భాగంగా మొక్కలు నాటిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది, పరిశుభ్రత, పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు చాలా ముఖ్యం అందులో భాగంగా బుధవారం రోజు కమిషనరేట్ కార్యాలయం పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి (800) మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటి సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పచ్చతనముతో ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్ మల్లారెడ్డి, ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, హుస్నాబాద్ ఎసిపి సతీష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యాదమ్మ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు సీఐలు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ లేని మాఫీ....

మిత్తి పైసలు కట్టేందుకు అప్పులు చేస్తున్న అన్న దాతలు..
అంతా ఆగమాగం...అయోమయం..
రాష్ట్రమంతా ఇవే తిప్పలు...12 రోజులుగా తప్పని ప్రదక్షిణలు...
ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదల కోసం ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం పాలసీ ప్రకటించలేదు...
బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



**అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )** తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య మాట్లాడుతూ డిసెంబర్ తొమ్మిదో తేదీన రుణమాఫీ చేస్తామని కాలయాపన చేస్తుందన్నారు.లక్ష, లక్షన్నర లోపు రుణాలు తీసుకున్న రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలకు పోతున్నా.. క్షేత్రస్థాయి లో వేల మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎందుకు మాఫీ కాలేదని.. అటు వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ, ఇటు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని. రుణమాఫీ అయినవాళ్లూ మిత్తి పైసలు కట్టేందుకు నానా కష్టాలు పడుతున్నారని తెలిపారు. వడ్డీ కడితేనే మాఫీ అని బ్యాంకులు తెగేసి చెప్పడంతో దిక్కులేక కొత్తగా అప్పు తెచ్చి మరీ కడుతున్నారు. ఒక్కోక మండలం లో ఒక్కో పరిస్థితి..అంతా అయోమయం.. గందరగోళం.వాస్తవ సంఖ్య కు రుణమాఫీ అయిన వారి సంఖ్యకు రెట్టిం పు స్థాయిలో వ్యత్యాసం ఉండటమే ఇందుకు కారణం అన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేదల కోసం ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం పాలసీ ప్రకటించలేదని సూచించారు.భరాస ఆయాంలో మేము రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడుతుంది. మేము రైతులకు ఇచ్చిన డబ్బులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం అని సూచించారు. భరోసాయంలో ఉన్న సంక్షేమ పథకాలు విద్యుత్ నీటి సరఫరా గొర్రెల పంపిణీ. కెసిఆర్ కిట్టు. రైతుబంధు రైతు బీమా. కళ్యాణ లక్ష్మి. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ. రైతు భరోసా గురించి ప్రభుత్వం అన్నదాతలను ప్రజలను గొంతు కోసింది అన్నారు.దళిత బంధు పథకం ప్రస్తావనే లేదని దళితులు అంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారని ఒత్తి పలకడం తప్ప బట్టి కొత్తగా చెప్పిందేంలేదని రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారని తెలిపారు.ఆరోగ్య లక్ష్మి కింద రూ. 10 లక్షల పథకం అమలు చేస్తే, రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా రూ. 10 లక్షలు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2500 ఇస్తామన్న మాట ఏమైందని, వృద్ధులకు డిసెంబరు నెల నుంచి రూ.4 వేల పెన్షన్ ఇస్తామని, ఏడు నెలలైనా ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తమే భరిస్తామని రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ బస్టాండ్ సిద్ధిపేట మోడ్రన్ బస్టాండ్



**అక్షర విజేత సిద్దిపేట** ఉమ్మడి మెదక్ రీజియన్ బస్టాండ్ అన్నింటిలోనూ సిద్దిపేట డిపో మోడ్రన్ బస్టాండ్ను ఉత్తమ బస్టాండ్గా ఎంపికైందని డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఉత్తమ బస్టాండ్ అవార్డుకు గాను రూ. 5 వేల నగదును డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డికి మంగళవారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ అందజేశారు. రూ. 5 వేల నగదును కార్మికుల సంక్షేమ కోసం ఉపయోగిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

# సిద్ధిపేట జిల్లాలో ఇద్దరు మున్సిపల్ కమిషనర్ల బదిలీ



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లాలో ఇద్దరు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రేటరీ ఎం.దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట కమిషనర్ ప్రసన్నరాణి వరంగల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ , చేర్యాల మున్సిపల్ కమిషనర్ గా జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న నాగేందర్ను బదిలీ చేశారు. సిద్దిపేట కమిషనర్ జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న బి. సంధ్యను నియమించారు.

# ఆరోగ్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించాలి

**అక్షర విజేత సిద్దిపేట** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలో ఆయన అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య అధికారులకు, ఆర్ బి ఎస్ కే వైద్య అధికారులకు, ఎం ఎల్ హెచ్ పి లకు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. వ్యాధుల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందికి సూచించారు.

# హైదరాబాద్ కు తరలివెళ్లిన పద్మశాలీలు

**అక్షర విజేత సిద్దిపేట** పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి సిద్దిపేటకు చెందిన బూర మల్లేశం బుధవారం నామినేషన్ వేస్తుండగా, సిద్దిపేట నుంచి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో బూర మల్లేశంకు మద్దతుగా భారీగా బయలుదేరి వెళ్లారు. జిల్లా అధ్యక్షుడు సతీష్ మాట్లా డుతూ.. హైదరాబాద్ ఎల్ బి నగర్లోని కర్ణాటక గార్డెన్ నుంచి ర్యాలీగా వెళ్లి ఎల్ పి టి మార్కెట్ 4వ అంతస్తులో రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తారన్నారు.

# ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి నరేష్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా దానికి సంబంధించిన వేడుకలను జూలూరుపాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూలూరుపాడులో నిర్వహించేందుకు జిల్లా కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ వేడుకలను జూలూరుపాడు పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక జూలూరుపాడు సెంటర్ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ పట్టణ ఆఫీస్ నందు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సభ్యులంతా జయప్రదం చేయాలని కోరారు. కొత్తగూడెం పట్టణం నందు ఉన్న ప్రతి అడ్డా సభ్యులు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మపురి నరేష్ ఉపాధ్యక్షులు లకావత్ రమేష్ ప్రచార కార్యదర్శి చంటి పట్టణ కార్యదర్శి మాటేటి వెంకట్ స్వామి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ



**అక్షర విజేత కోటనందూరు.**కోటనందూరు మండలంలో కోటనందూరు గ్రామంలో నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమము ఐ ఈఆర్పీలు నాగ గోవిందు, నారాయణ రావుల ఆధ్వర్యంలో బుధవారం ఫిజియోథెరపీ కార్యక్రమం జరిగినది. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వర రావు చిన్నారులకు అవసరమాకు పలు రకాలుగా వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. కేంద్రం నేర్చుకునే విద్యను ఇంటి వద్ద చేయుట వలన అంగవైకల్యం తగ్గించవచ్చని అన్నారు. మండలము లో మిగిలిన వారు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని చదువుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అక్రమంగా డంపు చేసిన ఇసుక పట్టుకున్న పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** మంగళవారం రోజు సాయంత్రం సమయంలో బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో గూడెం గ్రామంలో గుండెల్లి శ్రీనివాస్, తన ఇంటి ఆవరణలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి వే బిల్లులు లేకుండా అందాజ 40 టన్నుల ఇసుకను అక్రమంగా డంపు చేసినడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసులు వెళ్లి పట్టుకున్నారు బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పీహెచ్ సీ ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ ను బుధవారం కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రె, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి,డిఎంహెచ్ఓ తుకారంతో కలిసి సందర్శించారు.ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రి ఉన్న సిహెచ్సి 100 పడగల ఆస్పత్రిగా మార్చేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. ఏర్పాట్లపై కలెక్టర్ కలెక్టర్ చర్చించారు.



# అర్థ సంవత్సరం కేసులపై సమీక్ష సమావేశం

**అక్షర విజేత సిద్దిపేట**బుధవారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో ఆఫ్ ఇయర్లీ (అర్థ సంవత్సరం) కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుదారునితో సంబంధిత ఎస్సై తప్పకుండా మాట్లాడి సమస్య తెలుసుకొని పరిష్కరించాలి.తరచుగా నేరాలు చేసే నేరస్తులపై తప్పకుండా షీట్స్ ఓపెన్ చేయాలి. దొంగతనాల కేసులను అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలి. డయల్ 100 కాల్ కు వెంటనే స్పందించాలి. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న దొంగతనాల కేసులను సీరియస్ గా తీసుకొని టెక్నాలజీ మరియు అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ పై దృష్టి సారించాలి, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుదారునితో సంబంధిత ఎస్సై తప్పకుండా మాట్లాడి సమస్య తెలుసుకొని పరిష్కరించాలి. తరచుగా నేరాలు చేసే నేరస్తులపై తప్పకుండా షీట్స్ ఓపెన్ చేయాలి. టెంపుల్ దొంగతనాలలో నేరస్తులను పట్టుకోవడానికి అన్ని కోణాలలో పరిశోధన చేయాలి. బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి, ప్రివెన్షన్ ఆఫ్ క్రైమ్ పై దృష్టి సారించాలి, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలను పట్టణాలను సందర్శించి వారి సమస్యలు పరిష్కరించాలి మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ (ఎన్ బి డబ్ల్యూ ఎస్) ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీలను ఏర్పాటు చేసి రెండు మూడు నెలలకు ఒకసారి శాంతి సమావేశాలు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులపై సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి త్వరగా రిపోర్ట్ పంపించాలి.




డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి ఎలాంటి అలసత్వం వహించకుండా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలు జరగకుండా ప్రో యాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలి. ప్రతి అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలి. పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, సతీష్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు/ సీఐలు/ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై ఐటీసీ ఫోకస్

- స్వచ్ఛంద సంస్థల ద్వారా మొక్కల పంపిణీ
- భూ జల సంరక్షణ లక్ష్యంగా అడుగులు
- సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రైతులకు సైతం మొక్కలు
- ఐటీసీ కంపెనీ సేవల పట్ల హర్షాతిరేకాలు

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**:రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై ఎంత శ్రద్ధ చూపుతోందా అదేవిధంగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు ప్రైవేట్ కంపెనీలు కూడా అదే పద్ధతిలో ముందుకు వెళ్లడం హర్షనీయం. భూ సంరక్షణ జల సంరక్షణ లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలతో పాటు పలు ప్రైవేట్ పరిశ్రమలు కృత నిశ్చయంతో అడుగులు వేయడం పట్ల పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవడం గమనార్హం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ కేంద్రంగా మొక్కల పంపిణీకి భద్రాచలం ఐటిసి పరిశ్రమ శ్రీకారం చుట్టింది. ఈ ఐటీసీ కంపెనీ విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ధాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వివిధ రకాల మొక్కలను ఇటు రైతులకు అటు పంచాయతీలకు అందించడం జరుగుతుంది. 2015 సంవత్సరం నుండి ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా కొత్తగూడెం పాల్వంచ చంద్రుగొండ జూలూరుపాడు మండలాలకు మొక్కలు సరఫరా అవుతున్నాయి.



పంచాయతీల పరంగా నేరేడు యాప మర్రి చెట్ల మొక్కలు పంపిణీ జరుగుతున్నాయి. రైతులకు మామిడి జామ దానిమ్మ నిమ్మరకాల మొక్కలను అందిస్తున్నారు. రైతులకు ఎకరాల సంఖ్యను బట్టి మొక్కలను అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భూ సంరక్షణ జల సంరక్షణతో పాటుగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా భద్రాచలం ఐటిసి పరిశ్రమ ధాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పండ్ల మొక్కలతోపాటు మంచి ఆక్సిజన్ అందించే వివిధ రకాల చెట్ల మొక్కలను అందించడం జరుగుతుందని నిర్వాహకులు వివరించారు. ఐటీసీ పరిశ్రమ అందిస్తున్న సేవలను రైతులు ఆయా పంచాయతీల అధికారులు ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# నూతనంగా నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి

**అక్షర విజేత సిద్దిపేట** బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎన్సాన్ పల్లిలో నూతనంగా నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి ఇంజనీర్లు మరియు సిద్దిపేట ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి ఆసుపత్రిలోని ఐదు ఫ్లోర్ లను తిరిగి నిర్మించిన గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అధునాతన ఉచిత వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన ఈ వెయ్యి పడగల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి రెండు అంతస్తులను అత్యవసర సేవలతో పాటు అన్ని ముఖ్య విభాగాల వైద్య సేవలు అందించేందుకు వీలుగా అవసరమైన అన్ని వసతులతో సిద్ధం చేయాలని టీజీఎంఐడిసి ఈఈ శ్రీనివాస్, డిఈ విశ్వప్రసాద్ లను ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో మంజూరు అయినా వైద్యులు మరియు వైద్య సిబ్బంది సంఖ్య ఎంత, ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నారు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ ని అడిగి వేయి పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వాటి వివరాలను అందించాలని సిద్దిపేట ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. కిషోర్ కుమార్ ను ఆదేశించారు.



అక్షర విజేత

# పోలీస్ ప్రభుత్వ వాహనాలు తనిఖీలు నిర్వహించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ ప్రభుత్వ వాహనాలు యొక్క కండిషన్ గురించి కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో తనిఖీలు నిర్వహించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా పోలీస్ అధికారుల పోలీస్ వాహనాలను కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్ యంటిఓ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఏఆర్ హెడ్ క్వార్టర్. మెకానిక్ సహాయంతో ప్రభుత్వ వాహనాలు బొల్లారో, ఇన్నోవా, ఇన్నోవా క్రిష్ట వాహనాల యొక్క కండిషన్ గురించి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ డ్రైవర్ ప్రతిరోజు వాహనం యొక్క కండిషన్ గురించి తెలుసుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు, మరియు వాటర్, ఆయిల్ బ్యాటరీ యొక్క కండిషన్ గమనించాలని తెలిపారు.డ్రైవర్స్ కు వాహనం యొక్క మేకనిజమ్ తప్పకుండా తెలిసి ఉండాలి. డైలీ చాట్ మెంటెనెన్స్ చేయలి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండ పాటించాలి, డైవర్స్ డ్రైవింగ్ రష్ గా చేయకూడదు, డ్రైవింగ్ వలన ఎదుటివారికి ఇబ్బంది కలుగకుండా డ్రైవింగ్ చేయాలి, ఎక్కడ పడితే అక్కడ పోలీస్ సైరన్ మరియు హారన్ వేయవద్దు, ప్రతి రోజు మీరు నడిపే వాహనాలను గమనించాలి, వాహనం లో ఎదైనా డిఫల్ట్ వుంటే వెంటనే మీ యొక్క అధికారులకు తెలిపి వెంటనే సరిచేసుకోవాలి, కారణం లేని మరణం అంటే ఒక ఆక్సిడెంట్ మాత్రమే, మీ యొక్క కుటుంబలు మీపై అదారపడి వున్నాయి దానిని దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు, నక్షత్ర అకారములో టైర్లు మార్పు చేస్తూ ఉండాలని తెలిపారు, వాహనాలుకు అమర్చిన రాపిడ్ కాప్ ఆత్యాదునిక టెక్నాలజీ గురించి ఏ విధముగా పనిచేస్తుంది అడిగి తెలుసుకున్నారు, మనం చేస్తున్న పనికి విలువ పెంచాలని తెలిపారు, ఎదైనా వాహనముకు సైడు ఇచ్చే టప్పుడు తీసుకొనేటప్పుడు తప్పనిసరిగా సైడ్ ఇండికేటర్ వేయవలెను, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాలి, నిర్లక్ష్యం పనికి రాదు, జాగ్రత్తగా వాహనాలు నడుపవలేను, రాత్రులందు లైట్స్ డిమ్ డిప్పర్ తప్పని సరిగా కొట్టవలేను, కొట్టినియెడల ఎదురుగావచ్చే వాహనముకు రోడ్డు కనిపించక ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుంది, మలుపు తిరుగునపుడు అగిచూచి నిదానంగా తిరగవలెను లేనిచో ప్రమాదములు జరిగే అవకాశం ఉంది, ముందు పోతున్న వాహనముకు పోటి పడి మీ వాహనము వేగాన్ని పెంచి ఓవర్ టేక్ చేసి ప్రమాదానికి గురికావద్దు, పరిసరాలకు అనుగుణంగా వాహన వేగాన్ని తగ్గిస్తూ నడపవలెను,శిక్షణ ద్వారానే వృత్తి నైపుణ్యాన్ని సాధించగమని తెలిపినారు. విది నిర్వహణలో ఉన్నపుడు పోలీస్ ఇమేజ్ ని పెంచేలా అందరి మన్ననలు అందుకోవాలని అన్నారు, సమయపాలన పాటించాలని అన్నారు.ఎలాంటి డ్యూటీ అయినా బాధ్యతగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఎంటీవో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వాహనాల డ్రైవర్లు, యంటి సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేటజిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి. సరోజ అంకితభావంతో విధులు నిర్వహించి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. బుధవారం పదవి విరమణ పొందిన జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి.సరోజ పదవి విరమణ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన సరోజ-ప్రభాకర్ దంపతులను జిల్లా కలెక్టర్ మరియు అధికారులు సన్మానించి ఆమెతో అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట నూతన జిల్లా ఏర్పడిన నాటి నుండి జిల్లాలో విధులు నిర్వహించి బీసీ అభివృద్ధి శాఖతోపాటు మండల ప్రత్యేక అధికారిగా, ఋతు ప్రేమ కార్యక్రమం ఇన్చార్జిగా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంక్వయిరీ అధికారిగా బాధ్యతగా అంకితభావంతో పనిచేసి అన్నింటిని విజయవంతంగా నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఇలాంటి అధికారులు అరుదుగా ఉంటారని కొడియాడారు. తోటి అధికారిగా అందరితో కలుపుగోలుగా ఉండడంతోపాటు కుటుంబంలో పెద్ద మనిషిగా అందర్నీ వ్యక్తిగతంగా ఆప్యాయంగా చూసుకునేవారని అన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితంలో సాధారణమని ఇలాంటి సమర్థవంతమైన అధికారులు ఎప్పటికీ గుర్తుండిపోతారని రిటర్మెంట్ అనంతరం శేష జీవితంలో సామాజిక సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, డిఎస్సీడిఓ కవిత, సెట్విన్ అధికారి అమీనా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా సంక్షేమ అధికారి శారద, డిఎస్ఓ తనుజ, కలెక్టరేట్ ఏవో రెహమాన్, డిపిఆర్ఓ రవికుమార్, డిఎం సివిల్ సప్లై హరీష్, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీరామ్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయులు




అక్షర విజేత గజ్వేల్:( మర్కుక్)మర్కుక్ మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023 24 విద్యా సంవత్సరము లో పదవ తరగతి పూర్తి చేసుకుని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మెదక్ పాలిటెక్నిక్ లో సివిల్ ఇంజనీరింగ్ లో సీటు పొందిన నిరుపేద విద్యార్థి కే. అంజలి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతన్న విషయం తెలుసుకున్న మర్కుక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తమవంతు సహాయముగా ఆ అమ్మాయికి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి కళాశాలలో చేరడానికి సహాయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు కర్రోల్ల బిక్షపతి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి అంజలి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేస్తానని సంతోషంతో వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ విద్యార్థి అంజలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తాను కూడా విద్యార్థికి తోచినంత తమ వంతు సహాయం చేస్తానని తెలిపారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి భుజాత, సిహెచ్ నరహరి ప్రసాద్, సిహెచ్ రమేష్ ,పి పద్మా రెడ్డి, ఏ . నాగేశ్వరరావు ఆర్. శ్రీనివాసరావు,లయన్ ఏం రమణారావు,యు. గణేష్, ఎం. సిద్దయ్య , ఫౌజియా, మాధవి , పి బుచ్చయ్య మునీర్, శ్రీలత, సిఆర్పి నాయక్ రా లు పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన జి లావణ్య ఎస్ భ్రమరాం కూడా ఆర్థిక సహాయం అందించారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే”



అక్షర విజేత, నారాయణఖేడ్:శంకరంపేట్ మండలం జమ్మికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి గారి బావ వెంకట్ రెడ్డి గారి కూతురి సారీ ఫంక్షన్ హైదరాబాదులోని ఓ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి .అనంతరం వారు మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాణిక్ రెడ్డి, అమర్, రవి, పద్మారావు, గోవర్ధన్, బ్రహ్మయ్య, సంగారెడ్డి, రామ్ రెడ్డి, దుర్గా రెడ్డి తదితరులు ఉన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని డ్రైవర్ మృతి

అక్షర విజేత కొండపాక తిమ్మారెడ్డిపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలోలారీని ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి



చెందాడు. ముందు వెళ్తున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో లారి వెనకాలే ఉన్న కారు వెనుకవైపు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా కీసర నాగారం గ్రామానికి చెందిన గుడ్ల చంద్రశేఖర్ 58 కరీంనగర్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. తన సొంత కారులో మంగళవారం కరీంనగర్ వెళ్లి తిరిగి బుధవారం ఉదయం హైదరాబాదుకు వెళుతుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో ముందుగా అతివేగంగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయగా వెనుకనే ఉన్న ఆయన కారు కంట్రోల్ కాక లారీకి ఢీకొట్టుకుంది దాంతో ఆయన ఛాతికు స్టీరింగ్ గుద్దడంతో తీవ్ర గాయాల గురై అక్కడి కక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

అక్షర విజేత కొండపాక పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తిమ్మారెడ్డిపల్లి శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరుపల్లి పోలీసులతో కలిసి దాడి చేశారు. తిమ్మారెడ్డిపల్లికి చెందిన కోల స్వామి , లెంకల రవి, వడ్డీ మల్లేశం కొండపాక కు చెందిన మహేష్ పేకాట ఆడుతుండగా రైడ్ చేసి వారి వద్ద నుంచి రూ 20,500, ఒక మొబైల్ ఫోన్ మూడు మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.



అక్షర విజేత

## డివైడర్ను ఢీకొన్న బైకు వ్యక్తి మృతి



**అక్షర విజేత కొండపాక**మండలం రాజీవ్ రహదారిపై బుధవారం జరిగిన రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంఎల్ కల్ గ్రామానికి చెందిన తొర్రి దర్శన్ తన మోటార్ సైకిల్ పై సొంత పని మీద మంగళవారం సిద్దిపేటకు వెళ్లి రాత్రికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో చిన్న కిస్టాపూర్ స్టేజి వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్ కి ఢీకొట్టింది. దాంతో ఆయన కింద పడి తీవ్ర గాయాలు గురయ్యాడు. వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలి

ఎస్సై నరేష్




**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టులో బుధవారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు.బైక్ పై వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఏదైనా ప్రమాదం జరిగితే హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయం కాకుండా ప్రమాద తీవ్రత తగ్గుతుందని తెలిపారు.

## వైద్య శిబిరం ను సందర్శించిన జిల్లా ప్రోగ్రాం అధికారి

**అక్షరవిజేత,పెబ్బేరు:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని ఏటిగడ్డ శాఖపురం లో మూడో రోజు కొనసాగుతున్న వైద్య ఆరోగ్య శిబిరాన్ని వనపర్తి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి బుధవారం సందర్శించారు.గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో జ్వరాల బారిన ఉన్న రోగులను పరీక్షించి వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆంటీ లార్వా ఆపరేషన్ టీమ్ ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి పైరిత్రము మందును పిచికారి చేయించి,ఇంటి బయట ఆబెట్ మందు ద్వారా పాత టైర్లు, సిమెంట్ ట్యాంకులు, డ్రమ్ములు,పాత ఎయిర్ కూలర్ లలో ఉన్న లార్వాలు చనిపోవడానికి పిచ్చికారి చేయించడం జరిగిందిని వారు తెలిపారు.ఈరోజు అనుమానిత జ్వరాలు ఉన్న ఐదు మందికి రక్త నమూనాలు సేకరించి, వాటిని వనపర్తి ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖన డాక్టర్ చంద్ర శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య,జిల్లా ఆంటీ లార్వా సిబ్బంది గంధము రాజు, మరియు ఆశ కార్యకర్త లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

**అక్షర విజేత సిద్దిపేట** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులపై విద్యాశాఖ, పంచాయతీరాజ్ మరియు ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 804 ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను పెంచుటకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మరుగుదొడ్లు, తాగునీరు, మైనర్ రిపేర్లు, కిచెన్ షెడ్ లు, కాంపౌండ్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు తదితర పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 724 పాఠశాలలలో చేపట్టిన నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని మరో 80 పాఠశాలల్లో పనులు పెండింగ్లో ఉన్నాయని ఆగస్టు 15వ



తేదీలోగా మిగిలిన 80 పాఠశాలలలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత నిర్మాణ ఇంజనీరింగ్ శాఖల అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ మరియు ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరితవనాలను పరిశీలించిన కలెక్టర్

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**వనమహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన హరితవనాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పరిశీలించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు రేగళ్ల బావోజీ నగర్ తండాల్లో ఏర్పాటుచేసిన హరితవనాలను పరిశీలించడం జరిగింది. ముందుగా లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను రేగళ్ల బావోజి తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం అని రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటామని తెలిపారు. నాటిన మొక్కల్లో ఉసిరి చింత నేరేడు వేప రాగి వెలగా సీతాఫలం మామిడి తదితర మొక్కలు ఉన్నాయని తెలిపారు. మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6:30 గంటలకు గ్రామంలోని యువకులతో పాటు తాను కూడా వస్తాను అందరం




కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దాం అని తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు.అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోఎంపీ ఓ అసిస్టెంట్ ఇంజనీర్ ఏపీవో ఈజీఎస్ గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**బి.ఎస్.ఎన్.ఎల్ సేవలను ఆదరించడంతోపాటు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ బుధవారం కొత్తగూడెం పట్టణంలో ఉద్యోగులు సిబ్బంది ప్లే కార్డ్స తో బైక్ ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంజీఎం జి.సుభాష్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ ( బి.ఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని కోరారు. దేశంలో ప్రభుత్వ రంగ స%శీ%స్థల్లో ఒక వెలుగు వెలిగి మొదటిస్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తూ%శీ%దన్నారు.ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల మరోసారి బి.ఎస్.ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో సిగ్నల్స్ ఇంటర్నెట్ స్పీడ్ సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుదన్నారు.

వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగదారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు. చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎస్ డి ఓ పి బానోత్ సక్రు, ఎస్ డి ఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జే టి ఓ లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జేఈలు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి, బాలాజీ, నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బీసీ డిక్లరేషన్ ను అమలుపరచాలి..




అక్షర విజేత గద్వాల్ టౌన్ 42% రిజర్వేషన్లు పెంచి స్థానిక ఎన్నికలను నిర్వహించాలి..నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్.నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోఈరోజు జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన జరిపి బీసీలకు స్థానిక ఎన్నికలలో 42 శాతానికి రిజర్వేషన్ పెంచి ఆరు నెలల లోపు అమలు చేస్తామని రాహుల్ గాంధీ స్వయానా బీసీ కమీషన్ ఆధారంగా బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని కామారెడ్డిలో ప్రకటించారని కానీ నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా కూడా దీని విషయమై ముందడుగు పడటం లేదని ఇచ్చిన హామీ ప్రకారం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా 42 శాతానికి బీసీలకు రిజర్వేషన్ పెంచిన పిమ్మటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అలాగే నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారిపై విలువ ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన జరిపి స్థానిక ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ పెంచినట్లయితేనే మీమీద నమ్మకం ఉంటుందని లేని పక్షంలో బీసీలపై మీకున్న ఉన్న కపట ప్రేమ అర్థం అవుతుందని అన్నారు. అలాగే ఒకవేళ బీసీలకు 42% కనుక రిజర్వేషన్ పెంచినట్లయితే దాదాపు ఇరవై వేల మందికి పైగా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు వెంకట్రాములు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, మల్దకల్ మండల నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

# బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం: ఏబీవీపీ సురేష్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యరంగానికి కేవలం 7.5 శాతం నిధులు కేటాయించడం చాలా బాధాకరం అని ఏబీవీపీ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అరకొర బడ్జెట్ తో విద్యారంగం నిర్వీర్యం అవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయంలో కూడా విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని గుర్తుచేశారు. కనీసం ఈ ప్రభుత్వం లోనైనా విద్యారంగం బలోపేతం అయితుందని అనుకుంటే పూర్తిగా అంధకారంలోకి నెట్టేసే విధంగా చాలీచాలని నిధులు కేటాయించడం ఈ ప్రభుత్వ ఒంటెద్దు పోకూడదు నిలువెత్తు నిదర్శనమన్నారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేస్తామని విద్యార్థులను మభ్యపెడుతూ ప్రభుత్వ రంగ యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యా వ్యవస్థలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న యూనివర్సిటీలకు వీసీ లను నియమించలేని దుర్భాగ్యమైన పరిస్థితిలో నేడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని వెంటనే యూనివర్సిటీ లకు వీసీ లను నియమించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని నియమించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకుని విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని యెడల విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో అశోక్, నరేష్ పాల్గొన్నారు...

# సబితమ్మకు సిఎం,డిప్యూటీ సిఎం క్షమాపణ చెప్పాలి

## మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు




అక్షర విజేత గద్వాల్ టౌన్ అసెంబ్లీ సాక్షిగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ని దూషించిన ముఖ్యమంత్రికి మహిళల గౌరవం లేదని వెంటనే క్షమాపణ చెప్పాలని గట్టు మండలం మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనను విడుదల చేశారు.. ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ.చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్ష్యతో అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, అక్కలను నమ్ముకుంటే బతుకు బస్ స్టాండ్ అనడం అంటే మహిళలందరిని అవమానించినట్లే అని ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వారికి తగదని ఆమె దుయ్యబట్టారు.ఎన్నో పార్టీలు మారిన రేవంత్ రెడ్డి ఒక్క పార్టీ మారిన సబితమ్మను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు.మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యలే పోయాయని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.10ఎండ్లలో మహిళలను కంటిరెప్పలా కాపాడిన ఘనత కె.సి.ఆర్ గారికి దక్కిందని నేడు రాష్ట్రములో మహిళకు భద్రత లేదని,అత్యాచారాలు పెరిగిపోయాయని ఒక్కరోజు రాష్ట్రంలో మూడు లైంగిక దాడులు మహిళపై జరిగాయని అని అన్నారు..చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి అవమానానికి కొనసాగింపుగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సబితమ్మకు అసెంబ్లీలో మరియు బహిరంగంగా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని బాసు శ్యామల డిమాండ్ చేశారు.

# మీరు ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా...

హైదరాబాద్,, జూలై 31 కాంగ్రెస్ హయాంలో ఒక్క ఉద్యోగం ఇచ్చిందని తెలంగాణ యువకులు చెబితే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్. అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్దాలు చెబుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగాలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రతిపక్షం మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి సవాల్ చేశారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న కాంగ్రెస్ నేతలు... తెలంగాణ యువకులతో చెప్పిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం గాలి మాటలే చెబుతుంది కానీ ఇంత వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. తమ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ల ద్వారా నియామకమైన వారిని తమ ఖాతాల్లో వేసుకున్నారని ఆరోపించారు. కేవలం అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చినమంత మాత్రాన ఉద్యోగాలు ఇచ్చినట్టు కాదన్నారు కేటీఆర్. ఆరు గ్యారంటీల అమలుపై బీఆర్ఎస్ ఓపికతో ఉండాలని కేటీఆర్కు సూచించారు మంత్రి సీతక్క. అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. ఏం చెప్పాలో అర్థంకాక బీఆర్ఎస్ చర్చను పక్కదారిపట్టిస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఓపిక పట్టాలని సూచించారు. పదేళ్లలో అధికారంలో ఉండి కూడా బీఆర్ఎస్ ఎందుకు ఉద్యోగాలివ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ వేధింపులు భరించలేకే ప్రజలు కాంగ్రెస్కు అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా బీఆర్ఎస్ రైతురుణమాఫీ చేయలేదని ఆరోపించారు. తాము ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నామని గుర్తు చేస్తున్నారు. ఇలా ఒక్కొక్క హామీని పూర్తి చేస్తూ వస్తున్నామని అన్నారు.

# టూ వీలర్ మెకానిక్ లకు బిఎస్ 6 సర్టిఫికెట్ అందజేత

అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )సిద్దిపేట జిల్లాలో టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ వారు గతంలో బిఎస్ సిక్స్ ట్రైనింగ్ ఇవ్వడం



జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తడిసిన వెంకటరెడ్డి మాట్లాడుతూ కాలంలో బీఎస్ సిక్స్ ట్రైనింగ్ చాలా అవసరమని అన్నారు.అనంతరం ట్రైనింగ్ పూర్తి చేసిన మెకానిక్ లకు క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ,క్యాస్ట్రాల్ ఆయిల్ వారు సర్టిఫికెట్ అందజేశారు.సర్టిఫికెట్ అందుకున్న వారు మర్కుక్ మండల ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,కోశాధికారి శ్రీరామ్ నరేష్, దుబ్బాక సురేష్,బచ్చలి ఆనంద్,మెరుపు సిద్ధార్థ,వరిగంటి నరేష్ లు ఉన్నారు.

# జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికొమురం భీం జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిఉంచుకుని నెల రోజుల పాటు ఆగస్టు 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఏ) పోలీసు యాక్ట్, 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాస్ రావు బుధవారం తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్త్రరోకోలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు.ఆక్ట్ ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధివిద్యార్థి మృతికి కారణమైన




వారి పై చర్యలు తీసుకొని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమురం భీం జిల్లా కలెక్టర్ వేంకటేశ్ దొత్రే కువినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ,జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళశాలలో చదువుతున్న కోమం లక్ష్మి కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా మృతిచెందిందన్నారు. ఆమె కుటుంబానికి న్యాయంచేయాలని అన్నారు.

అక్షర విజేత

## రైతు బీమా సద్వినియోగం - ఏఈఓ విష్ణువర్ధన్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి అని ఏఈఓ విష్ణువర్ధన్ అన్నారు.బుదవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ రైతులు రైతు బీమా పత్రాలను అందజేసి రైతు బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 4 వరకు రైతు బీమా పత్రాలు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు మరణానంతరం నామినీకి ఐదు లక్షలు రూపాయలు వచ్చే బృహత్తర పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 21 మందికి 13.000.జరిమానా

అక్షర విజేత సిద్దిపేటసిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 21, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి ? 13,000/-వేల రూపాయల జరిమాన విధించారు మరియు ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా రోమన్ అయిలాండ్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథి గా పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



అక్షర విజేత, హయత్ నగర్ హయత్ నగర్ జాతీయ రహదారికి అనుకుని శ్రీనివాస్ హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోమన్ అయిలాండ్ మెన్స్ క్లోథింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు షాప్ ఏర్పాటు చేసినా ప్రవీణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, వ్యాపారంలో రాణించి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యాజమాని బి.ప్రవీణ్ కుమార్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు పోస్టర్ను రిలీజ్ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి.



అక్షర విజేత సిద్దిపేటప్రపంచ తల్లి పాల వారోత్సవం: ఆగస్టు 1 నుండి 7, 2024ఈ సంవత్సరం ప్రపంచ తల్లి పాల వారోత్సవం కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సంవత్సరపు థీమ్:అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం"రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆస్పత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దాం. ఈ కార్యక్రమంలో మాతృ పాల యొక్క ప్రాముఖ్యతను, లాభాలను, మరియు ప్రతి స్త్రీకి ప్రసవం సమయంలో మద్దతు అవసరమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం. ప్రపంచ తల్లి పాల వారోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించబడుతుంది.ఈ సంవత్సరం థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం అని నిర్ణయించబడింది.తల్లిపాల వారోత్సవాల లక్ష్యాలు:ఆరోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు గురించి ఉన్న అంతరాలను ఆటంకాలను తెలియజేయడం.ఈ అంతరాలను/ ఆటంకాలను నివారించడానికి సాధనాలు మరియు వనరులను పంచుకోవడం.తల్లులు మరియు శిశువులలో తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం మరియు ఆరోగ్య నిపుణులతో చర్చించడం.చర్చించిన ఆలోచనలను నమోదు చేయడం మరియు వాటిని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్లు, హెల్త్ కేర్ ప్రొవైడర్లు, విధాన రూపకర్తలతో పంచుకోవడం.కార్యక్రమాలు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో వివిధ కార్యక్రమాలను చేయడం.ఐసిడిఎస్ సెక్టార్ సమావేశాలు నిర్వహించడం.ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే మహిళలందరికీ తల్లిపాలను ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయడం, ఇబ్బందులను, అంతరాలను నివారించడం.ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ల ఉమ్మడి గృహ సందర్శన నిర్వహించడంగ్రామస్థాయిలో వి హెచ్ ఎస్ ఎన్ డీ కార్యక్రమాలను నిర్వహించడం.పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ చేయడం.హాస్పిటల్ సందర్శనలు చేయడం.మూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించడం.గ్రామస్థాయిలో అన్నప్రాసన పై సి బి ఈ లను నిర్వహించడం.గృహ సందర్శనలు చేయడం.స్వయం సహాయక బృందాలతో సమావేశాలు నిర్వహించడం.ఇట్టి కార్యక్రమాలలో పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలను అందించడం, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించేలా చూడడం, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జూలై 31, నాడు తల్లిపాల వారోత్సవాల పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. దీనిలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిపిఓ, కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్,, పలువురు డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

# రైతులు ఆయిల్ పామ్ సాగులో పుగుత్తులను తొలగించండి

వేరు వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే తొలి దశలో వచ్చే పూలను తొలగించాలి

మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్) మర్క్యూక్ మండలం లోని శివారు వెంకటపూర్ గ్రామంలో రైతు అశోక్ ఆయిల్ పామ్ తోటను మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మరియు ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్ సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మర్కుక్ మండలంలోని ఆయిల్ ఫామ్ తోటలు మొక్కలు పూల గుత్తులు వేసే దశలో ఉన్నాయని తెలియజేశారు. ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను తీయుట పై రైతుల అవగాహన కల్పించారు. సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తాయి. ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయి. తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే, తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలి అని రైతులకు వివరించారు. ఈ పూగుత్తులను తొలగించే ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల మందుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఆయిల్ పామ్ చెట్టు ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో ,మిరియాలు వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చుని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైలకు సన్మానం



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సైలు ఖాజా నసీరుద్దీన్ శ్రీనివాసరావులను బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఖాజా నజీరుద్దీన్ జిల్లా షీటీం నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావులు పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగిందని వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. .గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఇద్దరు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, షీ టీం ఎస్సై రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# పాములపర్తి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ పాములపర్తి గ్రామలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.యం. బాలకృష్ణ 12వేల రూపాయలు మరియు దానమైన. ముత్తమ్మ కు 19 వేల రూపాయలు ఇరువురికి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్ మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి బాలకృష్ణ, నాగరాజు, లక్ష్మణ్,పరశురాములు, దేగల స్వామి.మంగి కిషన్.రాజయ్య. నవీన్. తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ మండల రూరల్ శాఖ ఉపాధ్యక్షులు మృతి



అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి మండల రూరల్ శాఖ ఉపాధ్యక్షులు వెదురుగట్ట గ్రామ నివాసి జిల్లాల శంకరయ్య (52) అకాల మృతికి పార్టీకి తీరని లోటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజేపీ జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి చొప్పదండి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,జుంగొని తిరుపతి గౌడ్ మండల ఉపాధ్యక్షులు బద్దేనపెల్లి తిరుపతి మాజి సర్పంచ్ గుంట రవి మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణారెడ్డి అంజయ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు పరామర్శించారు

# ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో మరమ్మతులు

## మంత్రి కోమటిరెడ్డి మంత్రిని కలిసి పరిస్థితిని వివరించిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (అక్షర విజేత ప్రతినిధి) :

ఉప్పల్ - నారపల్లి మార్గంలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇవే కాకుండా ఈ మార్గంలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా సుమారు రూ. 30 కోట్లతో మరమ్మతులను సైతం చేపడుతున్నట్లుగా మంత్రి తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ పరిస్థితులను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు నిధుల మంజూరు విషయాన్ని వెల్లడించారు. ఇదే కాకుండా ఆదివారం మంత్రి ఉప్పల్ కు వచ్చి ప్రత్యక్షంగా ఎలివేటెడ్ కారిడార్ పనులను, రోడ్డు పరిస్థితిని పరిశీలించనునట్టుగా చెప్పారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.



# ఉద్యోగ విరమణ పొందిన జిఎంలకు ఆత్మీయ సన్మానం

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలో వివిధ హొదాలలో పని చేసి ప్రస్తుతము కార్పొరేట్ పరిధిలోని సేఫ్టీ ఎన్విరాన్మెంట్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ల నందు జిఎంలుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న జిఎం(సేఫ్టీ) కే.గురవయ్య, జిఎం(ఎన్విరాన్మెంట్) జేవిఎల్ గణపతి,జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎస్.జగన్మోహన్ రావులకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరక్టర్ ఆపరేషన్స్(పా)ఎన్వికే శ్రీనివాస్, డైరక్టర్(పి అండ్ పి)జి.వేంకటేశ్వర రెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణతో అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిఎం(ఆర్ అండ్ డి)ఎస్డి.ఎం.సుభాని, జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(ఐ అండ్ పిఎం)ఏ.రవి కుమార్, జిఎం(ఎడ్యుకేషన్)ఎన్.వేంకటేశ్వరరావు, జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎంఎస్) సురేష్ బాబు,



జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం(వర్క్ షాప్) అండ్ ఎనర్జీ ఫిడ్జర్లాండ్ జేసురత్నం, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఈ%డ%ఎం) సోలార్ ఎస్. జనకిరామ్, జిఎం(సర్వే) ఎండి.జైనులబద్దీన్, జిఎం(ఎఫ్ అండ్ ఏ) ఎం.సుబ్బారావు, జిఎం(కాంట్రాక్ట్ మేనేజ్మెంట్) మోహన్ రెడ్డి, జిఎం(హెచ్ఆర్డి) వి.కృష్ణయ్య, ఇతర జిఎంలు అధికారులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ముంపు బాధితులకు సిపిఐ ఆధ్వర్యంలో బట్టలు. నిత్యావసరాల పంపిణి

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

అక్షర విజేతఅశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో పెద్ద వాగు ప్రాజెక్ట్ మారమ్మతులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి.సీపీఐ భద్రాద్రి, ఏలూరు జిల్లాల కార్యదర్శులు ఎస్ కే సాబీర్ పాషా, కృష్ణ చైతన్య.అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు వరద ముంపుకు గురైన బాధితులకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షలు విలువైన బట్టలు, బియ్యం, నిత్యావసర సరుకులును బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి కృష్ణ చైతన్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి సలీమ్. ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్.కె సాబీర్ పాషా మాట్లాడుతూ, గత పాలకుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా పెద్ద వాగు ప్రాజెక్టుకు గండిపడిందని, ఈ ప్రాజెక్ట్ ను నమ్ముకున్న రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నష్టం పోయిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని, ఉసుక మెటలను ప్రభుత్వం ఖర్చులతో తొలగించి రైతులకు భరోసా అందించాలని డిమాండ్ చేశారు, ప్రాజెక్టు కట్ట పుననిర్మాణం కోసం నిధులు కేటాయించి తక్షణం పనులు ప్రారంభం చేసి రెండు రాష్టాల రైతు లను ఆదుకోవాలి అని కోరునారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రామకృష్ణ, రవి, దారయ్య, సాయి బాబు, ముక్కంటి, చిన్నయ్య, అర్జన్, పుట్ట సత్యం, రెడ్డి, సత్యవతి, బేగం. తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ, కళాశాల, గురుకుల హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి :

## ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ డిమాండ్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (అక్షర విజేత ప్రతినిధి) :మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో డి బి సి డి ఓ బిసి కేశవరం,ఎస్సీ సూపరిటెంట్ రవీందర్, ఎస్టి ఏవో పద్మజ జిల్లా అధికారులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.కార్తీక్,రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.... ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ, కళాశాలాల, గురుకుల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులకు కోరారు. అద్దె భవనంలో హాస్టల్స్ బిల్డింగ్స్ నడుపుతూ కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని దుస్థితి కనిపిస్తుందని తెలియజేశారు. కళాశాలలో హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్, దుప్పట్లు,గిన్నెలు, గిలాసలు, కంప్యూటర్స్, ఆట వస్తువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్క వార్డెన్ కి రెండు నుండి మూడు హాస్టల్స్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు ఖాళీగా ఉన్న వార్డెన్ వర్కర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2023 మెస్ మెనూ కాకుండా 2024 మెస్ మెనూ విడుదల చేయాలని కోరారు.ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీన విద్యార్థులు ఉండే సంక్షేమ హాస్టల్లో మెస్, కాస్మోటింగ్ చార్జీలు పెంచకుండా ఎమ్మెల్యేలు ఎంపీల, ప్రభుత్వ అధికారుల జీతాలు ఎలా పెరుగుతాయని డిమాండ్ చేశారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఇప్పటివరకు దోమల నివారణకు ఏ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు వర్షాకాలంలో విద్యార్థులకు దోమలు కుట్టడం వల్ల దోమతెర లాంటివి కూడా చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటింగ్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరారు. గతంలో పెరిగిన మెస్ చార్జీలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు, యూనిఫామ్స్, స్పోర్ట్స్ యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లపై పై అధికారుల పర్యవేక్షణ ఉంటే బాగుంటుందని ఇప్పటికే గురుకుల హాస్టల్స్ విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని భవనంలో ఉన్న గురుకుల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని జిల్లాలో ఉన్న గురుకుల హాస్టల్స్ కి కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.మేడ్చల్ జిల్లాలో ఉన్న సంక్షేమ, కళాశాలల,గురుకులాల హాస్టల్స్ సమస్యల్ని పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థులకు మరుగుదొడ్ల కాడ నుంచి మొదలుపెడితే ఏమైనా భోజనం వరకు అన్ని సమస్యలే అని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేస్తూ అనుగుణంగా నాణ్యమైన భోజనం పెట్టే విధంగా తీర్మానం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి కోరారు.



డిమాండ్స్:-

1. ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి.
2. పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి.
3. అద్దె భవనంలో ఉన్న సంక్షేమ కళాశాలల, గురుకుల హాస్టల్స్ లకు సొంత భవనాలు నిర్మించాలి.
4. కళాశాలల హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, దుప్పట్లు, గిన్నెలు, గిలాసలు, కంప్యూటర్స్, ఆట వస్తువులు ఇవ్వాలి.
5. దోమల నివారణకు చర్యలు చేపట్టాలి. దోమతెరలు అలాంటివి ఏర్పాటు చేయాలని
6 . పెండింగ్లో ఉన్న వర్కర్స్ జీతాలను వెంటనే విడుదల చేయాలి.
7 . ఖాళీగా ఉన్న వార్డెన్స్, వర్కర్స్, పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
8. 2023 మెస్ మెనూ కాకుండా, 2024 నూతన మెనోస్ పెట్టాలి.
9. కరెంటు ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తూ సకాలంలో అందించాలి.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్య శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గుండం శివాలయం అభివృద్ధికి 22 వేలు విరాళం

డఫోడిల్స్ అధినేత

గుడిలో పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది

చింతల నరేందర్ డఫోడిల్స్ హై స్కూల్ చెర్మన్

డఫోడిల్స్ విద్యా సంస్థ అధినేత కు అభినందనలు తెలిపిన దేవాలయ కమిటీ



**అక్షర విజేత : కొత్తగూడ, మహబూబాబాద్ ప్రతినిధి** గుడిలో పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది డఫోడిల్స్ హై స్కూల్ నర్సంపేట చెర్మన్ చింతల నరేందర్ అన్నారు.కాకతీయుల కాలంలో ప్రకృతి అందాలు చుట్టూ సెలయేళ్ళ నడుమ నిర్మించిన కళా సంపద అభివృద్ధికి నోచుకోక శిధిలావస్థలో చేరుతున్న రాజరాజేశ్వర గుండం శివాలయం అభివృద్ధికీ నర్సంపేట డఫోడిల్స్ విద్యా సంస్థ అధినేత చింతల నరేందర్ రూ, 22,000 వేలు విరాళంగా అందజేశారు. శిల్ప కళకు ఒడి అయిన కాకతీయ కాలంలో కొత్తగూడ మండలం గుండం తిమ్మాపురం సమీపంలో పాఖల సరస్సు శివారు గుండం గుట్టపై నిర్మించిన గుండం శివాలయం ప్రభుత్వం, పురావస్తు శాఖల నిర్లక్ష్యం మూలాన అభివృద్ధికీ నోచుకుపోవడంతో గుండం గ్రామస్థులు కమిటిగా ఏర్పరుచుకొని ధూప దీప నైవేద్యం అందేలా చూస్తున్నారు. విషయం తెలుసుకున్న డఫోడిల్స్ హై స్కూల్ ఛైర్మెన్ చింతల నరేందర్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా చింతల నరేందర్ మాట్లడుతూ.. గ్రామాలలో బడి ఎంత ముఖ్యమో గుడి కూడా అంతే ముఖ్యమేనని దేవాలయాలు ఉంటే ఆ గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొని గ్రామం సస్యశ్యామలంతో పాటు సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు డఫోడిల్స్ విద్యా సంస్థ అధినేత చింతల నరేందర్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు నారాయణ,గట్టి రమేష్, అనిల్ రెడ్డి, దండు ప్రవీణ్,భూక్యా సురేష్, బానోత్ రవి,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేరల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ :డీఎస్పీ సత్యనారాయణ



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** గద్వాల్ పట్టణంలో నేరాలు నియంత్రించేందుకు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గద్వాల డిఎస్పీకే సత్యనారాయణ తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో 230 ఇళ్లల్లో సోదాలు జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు.మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుంది, వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు..వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పొక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాపిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సిఐ భీమ్ కుమార్, పట్టణ ఎస్సై శ్రీనివాసులు, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, తదితర గద్వాల్ సర్కిల్ ఎస్సై లు , అర్ . ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎంపిడివో లకు తాజా మాజీ సర్పంచుల వినతి



**అక్షర విజేత: చిగురుమామిడి:**గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో తమకు ఆత్మహత్యే శరణ్యమని తాజా మాజీ సర్పంచులు పేర్కొన్నారు . పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎంపీడీవోకు మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం సర్పంచుల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షుడు జక్కుల రవి మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాతే,రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని వారు కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు,అసలు కట్టలేక నాన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.బిల్లులు చెల్లించలేని ఎడల ఆగస్టు 2న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధేయ మార్గంలో సెక్రెటేరియేట్ ముందు నిరసన తెల తెలుపుతామని తెలియజేశారు.తమ పెండింగ్ బిల్లులను చెల్లించి తమ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, బెజ్జంకి లక్ష్మణ్,గోలి బాపురెడ్డి,తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు



**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల మండల స్థానిక ఎస్సై నందికర్ బుధవారం నాడు ఒక ప్రకటన ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలు ఇతర గ్రామస్తులు మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడపకూడదని తెలియజేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కాబట్టి ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడప రాదని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడిపిన వారికి చట్టరీతమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణాన్ని సాగించాలని తెలిపారు.అదేవిధంగా ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని కఠినంగా వివరిస్తున్నారు.

# విలువలతో కూడిన వార్తలు రాయాలి

– గద్వాల డిఎస్పి సత్యనారయణ

– డిఎస్పి ని కలిసిన విజేత పత్రిక విలేకరులు







**అక్షరవిజేత,గద్వాల్ టౌన్ :**అక్షరవిజేత తెలుగు జాతీయ దినపత్రిక గద్వాల జిల్లా విలేకరులు మరియు ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఇన్చార్జ్ వినోద్ కుమార్ గద్వాల జిల్లా నూతన డిఎస్పి సత్యనారయణని మర్యదాపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి సత్యనారయణ మాట్లాడుతూ సమాజంలో పత్రికలు మరియు పత్రిక విలేకరులకు ఒక గుర్తింపు ఉందని , విలేకరులు జరుగుతున్న అన్యాయాలు, అవినీతి పై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పత్రిక విలువలు కాపాడాలని తెలిపారు. అంతేగాక నాలుగు రాష్ట్రాలలో ప్రచురితం అవుతున్న జాతీయ పత్రిక అంటే ఆషామాషీ విషయం కాదని అలాంటి సంస్థ లో పని చేస్తున్నందుకు విలేకరులను అభినందించారు. అంతేకాక విలేకరులు విలువలతో కూడిన వార్తలు రాయాలి అని చెప్పారు.అదేవిధంగా విజేత దినపత్రిక గురించి చాలా విషయాలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం స్థానిక ఎస్సై ని కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సతీష్, వెంకన్న, పరుశ రాముడు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## వారం ముందే కేంద్రం హెచ్చరిక

### కేరళ ప్రభుత్వం పట్టించుకోలేదన్న అమిత్ షా

న్యూఢిల్లీ, జూలై 31వయనాడ్ విపత్తుపై రాజ్యసభలో కేంద్రమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ముందస్తు హెచ్చరికలు ఇచ్చినా పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. జులై 23వ తేదీనే కేరళ ప్రభుత్వాన్ని హెచ్చరించామని స్పష్టం చేశారు. కొండచరియలు విరిగి పడే ప్రమాదముందని, భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరుగుతుందని ముందే అప్రమత్తం చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఈ ఘటనలో 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 200 మంది తీవ్రంగా గాయపడ్డారు. దాదాపు 180 మంది గల్లంతయ్యారు. కేరళలో భారీ వర్షాలు మొదలైన వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రానికి 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపినట్టు వివరించారు అమిత్ షా. కానీ కేరళ ప్రభుత్వం ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల్ని సరైన సమయంలో అలెర్ట్ చేయలేదని, వాళ్లను వేరే చోటకు తరలించలేదని ఆరోపించారు. ఏదైనా ప్రకృతి విపత్తు సంభవించే ప్రమాదముందని తెలిస్తే వారం రోజుల ముందే అలెర్ట్ చేసే టెక్నాలజీ భారత్ వద్ద ఉందని తేల్చి చెప్పారు. ప్రపంచంలో ఇలాంటి సాంకేతికత ఉన్న నాలుగు దేశాల్లో భారత్ కూడా ఒకటి అని తెలిపారు. కేరళ ప్రభుత్వం కాస్త ముందే అప్రమత్తమై ఉంటే ఈ స్థాయిలో ప్రాణనష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. కేరళ ప్రభుత్వానికి మోదీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వయనాడ్ విపత్తుని కచ్చితంగా ఎదుర్కొంటామని వెల్లడించారు.

"జులై 23వ తేదీన మేం కేరళ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాం. కొండ చరియలు విరిగిపడే ప్రమాదముందని అప్రమత్తం చేశాం. 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపాం. కానీ కేరళ ప్రభుత్వం ఏం చేసింది..? సరైన సమయంలో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారా..? ఒకవేళ వాళ్లు ఆ పని చేసుంటే ఇంత మంది ఎందుకు చనిపోతారు..? 2016 లోనే ముందస్తు హెచ్చరికలు చేసే వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. వారం రోజుల ముందే అలెర్ట్ చేసే టెక్నాలజీ మన దగ్గరుంది"

– అమిత్ షా, కేంద్రహోం మంత్రి

ఇప్పటికే కేంద్రమంత్రి జార్జ్ కురియన్ అక్కడి పరిస్థితులను సమీక్షించేందుకు వెళ్లారు. రిలీఫ్ క్యాంప్‌లలో తలదాచుకున్న బాధితులను పరామర్శించారు. రెస్క్యూ ఆపరేషన్ ఎలా జరుగుతోందో సమీక్షించారు. కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి 160 మంది ప్రాణాలు కోల్పోయారని సమాచారం అందింది. అయితే..ఈ మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారని వెల్లడించారు.

## యూపీఎస్సీ కొత్త చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదన్

హైదరాబాద్,, జూలై 31: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్‌ను కేంద్రం నియమించింది. 1983 బ్యాచ్ ఆంధ్ర ప్రదేశ్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రీతీ సుదాన్. సూదాన్ ఇంతకు ముందు జఖాంఅలో సభ్యురాలిగా ఉండేవాళ్ళు. గతంలో ఆమె ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా పని చేశారు.

## రన్నింగ్ బస్ లో రేప్

### నిందితుల అరెస్టు

హైదరాబాద్రన్నింగ్ బస్సులో బాధితురాలి రేప్ కి గురైనట్టు అర్ధరాత్రి ఫిర్యాదు చేసిందని ఈస్ట్ జోన్ టీసీపీ బాల స్వామి అన్నారు. – హరికృష్ణ ట్రావెల్స్ కి సంబంధించిన నెల్లూరు కి చెందిన ఈర్ల కృష్ణ బాబు, ప్రకాశం జిల్లాకు చెందిన సిద్దయ్య అనే ఇద్దరు డ్రైవర్లను అరెస్టు చేశాం. చేగుంట లో భోజనం చేసిన తరువాత సిద్దయ్య డ్రైవ్ చేశాడు. కృష్ణబాబు బాధితురాలిని రేప్ చేశాడు , సిద్దయ్య అతనికి సహకరించాడు. బాధితురాలితో మాటలు కలిపి అభూయిత్యం చేసారు. బాధితురాలి తన కూతురు తో కలిసి ప్రయాణిస్తుంది కానీ ఒకే బెర్త్ బుక్ చేసుకుంది. దాంతో వెనకాల ఉన్న బెర్త్ లోకి వెళ్ళాలని నిందితుడు చెప్పాడు. 64 (1) బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశాం. మంగళవారం న్న యాచారం స్టేషన్ పరిధిలో నిందితులను అరెస్టు చేశాం. నిందితులను ఈరోజు రిమాండ్ చేస్తున్నాం. బాధితురాలి భర్త 7 ఏళ్ల క్రితం మరణించారని అన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ లాడ్జి నిర్మాణం.

### అమ్య అమ్యాల మత్తులో అధికార యంత్రాంగం. మండిపడుతున్న గిరిజనం

అక్షర విజేత అరకులోయఅరకులోయ మండల కేంద్రంమైన పట్టణంలోని అరకులోయ పట్టణంలోని కాఫీ బోర్డు కార్యాలయానికి సమీపంలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, టీటీడీ కళ్యాణమండపం దగ్గర అనుమతులు లేని అక్రమ లాడ్జి నిర్మాణం జోరుగా సాగుతోంది. పట్టణంలో గృహాన్ని నిర్మించాలంటేనే పంచాయితీ రెవెన్యూ అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలి.అలాగే భవనం నిర్మించే స్థలం పట్టా భూమా ప్రభుత్వానికి చెందినదా ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఆస్తులకు సంబంధించినదా తెలుసుకోవాల్సిన బాధ్యత పంచాయితీ రెవెన్యూ అధికారుల పైన ఉంటుంది.అయితే ఇవి ఏమి లేకుండా అనుమతులు రాకుండా ఇష్టారాజ్యంగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఓ మహిళ దర్జాగా అక్రమ లాడ్జి నిర్మాణం చేపడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోకుండా మౌనంగా ఉండి పోతున్నారని గిరిజన సంఘాల ప్రతినిధులు అంటున్నారు.అంతేకాకుండా 600 పైగా విద్యార్థినులు విద్యను అభ్యసించే పాఠశాలకు సమీపంలో నివాస గృహాల మధ్య జిప్ల శ్రీ లాడ్జి నిర్మాణం చేపడుతున్న పంచాయితీ రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు చూసి చూడనట్లు ఉండిపోవడం వెనక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.లాడ్జి నిర్మాణం చేపడుతున్న ఆరోగ్యశాఖకు చెందిన మహిళ ఉద్యోగి వద్ద పంచాయితీ రెవెన్యూ అధికారులు భారీ స్థాయిలో హామ్య ఆమ్యాలు స్వీకరించారని ఆరోపణలు కూడా ఇక్కడ వెల్లువెత్తుతున్నాయి.ఈ కారణం వల్లనే ఊరు మధ్యలో నివాస గృహాలు పాఠశాలకు సమీపంలో జిప్లస్ శ్రీ భారీ లాడ్జి నిర్మాణం జరుగుతున్న ఇంతవరకు ఎటువంటి నోటీసులు కూడా జారీ చేయకపోవడం తీవ్ర విచారకరమని గిరిజనులు, ప్రజాసంఘాల నాయకులు అంటున్నారు. కొద్దిరోజుల లబ్ది కోసం కొంతమంది పంచాయితీ రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై లంచాలు స్వీకరించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఇక్కడ పలువురు చర్చించుకుంటున్నారు.లాడ్జి నిర్మాణం చేపడితే పంచాయతీకి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందని అలాకాకుండా అక్రమంగా నిర్మించడం వలన పంచాయితీ అధికారులు పన్నులు వసూలు చేయలేరని ఇక్కడ గిరిజన సంఘాల నేతలు చెప్పుకుంటున్నారు. పాఠశాల సమీపంలో జనావాసాల మధ్య లాడ్జి నిర్మాణం జరుగుతుండడం వలన ప్రశాంతంగా ఆ పరిసర ప్రాంతాల్లో నివాసస్తులు తిరిగే అవకాశం లేదని పాఠశాల



విద్యార్థినులు కూడా ఏ అత్యావసారనికైనా బయటకు వచ్చే అవకాశం ఉండదని అటువంటప్పుడు ఏ విధంగా లాడ్జి నిర్మాణం జరుగుతున్న చూస్తూ ఊరుకుంటారని ఆ ప్రాంత నివాసస్తులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్, డిఎల్ పి ఓ కుమార్ స్పందించి జనా ఆవాసాల మధ్య బాలికల ఆశ్రమ పాఠశాల సమీపంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ జి ప్లస్ శ్రీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని, అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న పంచాయితీ రెవెన్యూ అధికారులపై విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు గిరిజనులు గిరిజన సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అక్రమ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. దీనికి స్పందించిన ఎంపీడీవో వెంకటేష్ జి ప్లస్ శ్రీ లాడ్జి నిర్మాణంపై పంచాయతీరాజ్ యాక్ట్ చట్టం ప్రకారం పంచాయతీ కార్యాలయం అధికారులు అనుమతులు ఇచ్చారో లేదో ప్లాన్ అప్రూవల్ పరిస్థితి ఏమిటో మిగతా ముఖ్య విషయాలు గురించి పంచాయతీ కార్యదర్శి గాడికి వారి నుండి నివేదిక రాగానే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# సీఎంగా భట్టి విక్రమార్క

### తెర మీదకు కేటీఆర్ ప్రతిపాదన

హైదరాబాద్, జూలై 31 తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క భవిష్యత్‌లో సీఎం కుర్చీలోకి వెళ్లాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు. భట్టి విక్రమార్కకు ఆ అర్హత ఉందని కేటీఆర్ అన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందన్నారు. పదేళ్ల తర్వాత తెలంగాణ గురించి ప్రస్తావించే సందర్భంలో ముందు ఉన్న పరిస్థితులను కూడా మననం చేసుకోవాలని.. గత ప్రభుత్వం.. గతం



గతం అంటూ పురావస్తు శాఖ తవ్వినట్టు తవ్వుతూనే ఉన్నారు అధికారం పార్టీపై మండిపడ్డారు. మాకు కూడా తప్పదు మేం కూడా తవ్వాలి. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారని.. చెరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్ ఉంటారన్నారు. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చర్చ సమయంలో కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని .. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ద్రవ్య వినిమయ బిల్లు సందర్భంగా రాజకీయ అంశాలు చర్చకు రావడంతో చర్చ పక్క దారి పట్టింది. రెండు సార్లు సభ వాయిదా పడిన తర్వాత ...మళ్లీ చర్చ జరగలేదు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com